క్లుప్తంగా

నేడు మంత్రుల రాక

హుజూర్‌నగర్‌రూరల్ : మండల కేంద్రంలోని బంజారా భవన్‌లో శుక్రవారం ఉదయం 10 గంటలకు జాతీయ ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డుల ప్రదానోత్సవాన్ని నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ శాంతకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హాజరు కానున్నట్లు తెలిపారు.

శ్రీషిరిడీ సాయి మందిరానికి రూ.లక్ష విరాళం



చెక్కు అందజేస్తున్న శ్రీనివాస్

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ మందిరంలో భోజనశాల నిర్మాణానికి, నిత్య అన్నదానానికి గురువారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భారత సేవా సహకార ఫోరం చైర్మన్ బసవరాజు శ్రీనివాస్ అయోధ్య శ్రీరామ జన్మభూమి ట్రస్టు సభ్యుడు డీఎస్ఎన్. మూర్తి చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కన్వీనర్ మండవ వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి అనంతుల కృష్ణయ్య, గౌరవ సలహాదారుడు పసుపులేటి భిక్షం, గోపతి రవికుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలి

కోదాడరూరల్ : విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. పాఠశాలల్లో ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

స్వపరిపాలన దినోత్సవం



పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

నడిగూడెం : మండల పరిధిలోని చెన్నకేశ్వాపురం ప్రాథమిక పాఠశాలలో గురువారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలో తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎం.సురేష్, ఉపాధ్యాయురాలు శ్రీలత, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీల తనిఖీ

నడిగూడెం : మండల పరిధిలోని వేణుగోపాలపురం, వల్లాపురం, కరివిరాల, సిరిపురం, తెల్లబల్లి, రత్నవరం గ్రామ పంచాయతీ కార్యాలయాలను తహసీల్దార్ టి.నాగేశ్వరరావు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర.లింగారెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రామాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.

సిరిపురంలోని ప్రభుత్వ పాఠశాల..

మండల పరిధిలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను గురువారం తహసీల్దార్ టి.నాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్‌లను తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు యలమర్తి శౌరి ఉన్నారు.

ముగిసిన నామినేషన్ల స్క్రూటినీ

కోదాడఅర్బన్ : కోదాడ బార్ అసోసియేషన్‌కు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా గురువారం నామినేషన్ల ఘట్టంతో పాటు స్క్రూటినీ ముగిసింది. ఈ స్క్రూటినీ అనంతరం అధ్యక్ష పదవికి నలుగురు, ఉపాధ్యక్షుడి పదవికి ఐదుగురు, ప్రధాన కార్యదర్శి పదవికి ఆరుగురు, సహాయ కార్యదర్శి పదవికి ఇద్దరు, కోశాధికారి పదవికి ఇద్దరు బరిలో ఉన్నారని, అదే విధంగా గ్రంథాలయ కార్యాదర్శి పదవికి ఇద్దరు, క్రీడల కార్యదర్శి పదవికి ముగ్గురు, మహిళా రిప్రజెంటీవ్‌కు ఒకరు బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారి మంత్రిప్రగడ రాజారామ్ తెలిపారు. కాగా మహిళా రిప్రజెంటీవ్‌కు ఒక్కరు మాత్రమే బరిలో ఉండటంతో ఆమె ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు. అదే విధంగా మూడు ఎగ్జిక్యూటీవ్ పోస్టులలో రెండు పోస్టులకు ఇద్దరిద్దరు బరిలో ఉండగా మరో పోస్టుకు ఒక నామినేషన్ మాత్రమే రావడంతో ఆయన ఎన్నిక ఏకగ్రీవం అయ్యిందని తెలిపారు. కాగా శుక్రవారం నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని, విత్‌డ్రా అనంతరం పోటీని బట్టి ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

అధునాతన పద్ధతుల్లో కూడలిని పునర్నిర్మించాలి

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లోని ఇందిరా సెంటర్‌లో కూడలిని నేషనల్ హైవే అధికారులు అధునాతన పద్ధతులతో పునర్నిర్మించాలని సామాజిక కార్యకర్త మన్సూర్ అలీ గురువారం కోరారు. గోపాలపురం వద్ద వాహనదారుల కోసం ట్రక్ లే బై ప్రాంతంలో నిర్మించిన మరుగుదొడ్ల తాళాలు తెరిపించి వాహదారులకు అదుబాటులోకి తేవాలని కోరారు.

బీఆర్‌ఎస్‌తో అన్ని వర్గాల అభివృద్ధి

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



కోదాడరూరల్ : కాపుగల్లులో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొల్లం

కోదాడరూరల్ : బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే అన్ని వర్గాల అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లులో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ మండల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసేందుకు సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను చూసి ప్రజలు తమకు ఓటు వేయరనే దుర్బుద్ధితో ప్రతిపక్షాలు తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. ఎన్నికలు సమీపిస్తున్నందున గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టాలన్నారు.

గడపగడపకు పథకాలు : మెట్టు శ్రీనివాస్

తెలంగాణలోని గడపగడపకు సంక్షేమ పథకాలు చేరుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ జిల్లా పరిశీలకులు, రోడ్లు, భవనాల కార్పొరేషన్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ అన్నారు. ప్రభుత్వ పథకాలను గ్రామాల్లో ప్రతి ఒక్కరికి అర్థమయ్యేలా వివరించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, స్థానిక సర్పంచ్ కాసాని వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషుకృష్ణకుమారి, వైస్ ఎంపీపీ మల్లెల రాణి, సైదయ్య, పీఏసీఎస్ చైర్మన్‌లు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు ఉన్నారు.

పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా కృషిచేద్దాం

పాలకవీడు : బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషిచేద్దామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, అభివృద్ధి గురించి వివరించాలని సూచించారు. అనంతరం ఇద్దరు లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1 లక్ష చెక్కులను అందజేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



పాలకవీడు : సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అంజిరెడ్డి



నేరేడుచర్ల : కల్లూరులో ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు సురేష్‌బాబు

బీఆర్ఎస్‌తోనే గ్రామాలు అభివృద్ధి

నేరేడుచర్ల : బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు అన్నారు. గురువారం మండలంలోని కల్లూరు, మేడారం, బక్కయ్యగూడెం, పత్తేపురం, వైకుంఠాపురం, పెంచికల్‌దిన్న గ్రామాలలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లకుమళ్ల జ్యోతి, జెడ్పీటీసీ రాపోలు నర్సయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీధర్‌బాబు, నాయకులు శ్రీనివాస్, లింగయ్యయాదవ్, నారాయణరెడ్డి, సుదర్శన్, నాగరాజు, హిందూజ, పాపులు, కవిత, స్వాతి, నర్సయ్య తదితరులున్నారు.

28న తాడువాయిలో ఆత్మీయ సమ్మేళనం

మునగాల : మండలంలోని తాడువాయి శివారులో గల శివాలయం ఆవరణలో ఈనెల 28న నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు ఎస్.అజయ్‌కుమార్, నల్లపాటి శ్రీనివాసరావు, కందిబండ సత్యనారాయణ, ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, ఉపేందర్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు లక్ష్మి, సత్యనారాయణరెడ్డి, శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా..



భర్త, ఇద్దరు పిల్లలతో వెంకటరమణ



గతేడాది ఏప్రిల్‌లో సాక్షిలో ప్రచురితమైన కథనం

- 'సాక్షి' కథనాలతో మదారయ్య కుటుంబానికి చేయూత
- అప్పటి కలెక్టర్ చొరవతో వెంకటరమణకు గుండె ఆపరేషన్

అనంతగిరి: అంతగిరి మండలం ఖానాపురంలోని గుండె వ్యాధితో బాధపడుతున్న మదారయ్య కూతురు వెంకటరమణకు సూర్యాపేట జిల్లా కలెక్టర్ సురేంద్రమోహన్ అండగా నిలిచారు. కలెక్టర్ చొరవతో ఆమెకు గుండె ఆపరేషన్ జరిగి ప్రస్తుతం ఆరోగ్యంగా ఉంది. కనీసం ఇల్లు లేకుండా పేదరికంతో నానా ఇబ్బందులు పడుతున్న మదారయ్య కుటుంబ పరిస్థితిపై 'మదారయ్య కుటుంబానికి దారి చూపరూ', మదారయ్య కుటుంబానికి మరో ఎదురుదెబ్బ అనే శీర్షికలతో 2018లో ఏప్రిల్ నెలలో సాక్షిలో వరుస కథనాలు ప్రచురితమయ్యాయి. వీటిపై రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ స్పందించి మదారయ్యకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, అంత్యోదయ కార్డును ఇవ్వాలంటూ 2018 మేలో అప్పటి కలెక్టర్ సురేంద్ర మోహన్‌కు ట్వీట్ చేశారు. ఈ మేరకు అధికారులు వివరాలు సేకరించినా నేటికీ ఎలాంటి లబ్ధి చేకూరలేదు. ఇదిలా ఉంటే మదా రయ్య కూతురు వెంకటరమణ అలియాస్ లక్ష్మి గుండె జబ్బుతో బాధపడుతూ హైదరాబాద్‌లో నిమ్స్ ఆస్పత్రిలో చేరింది. విషయం తెలుసుకున్న మంత్రి కేటీఆర్ ఆమెకు సీఎం క్యాంపు కార్యాలయం నుంచి సీఎంసీఓ రిఫరల్ కార్డు అందజేయించారు. సీఎం రిలీఫ్‌ఫండ్‌తో ఆమెకు గుండె ఆపరేషన్ చేశారు.

ఆపరేషన్ చేశాక ఆరోగ్యంగా ఉన్నాను



నాకు గుండె ఆపరేషన్ చేసి ఐదేళ్లు అవుతుంది. పూర్తి ఆరోగ్యంగా ఉన్నాను. ప్రస్తుతం ఇద్దరు కుమారులకు జన్మనిచ్చాను. మాది నిరుపేద కుటుంబం కావడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. మాకు ఇల్లు కూడా సక్రమంగా లేదు. ప్రభుత్వమే ఏదైనా సాయం చేయాలి. నా గుండె ఆపరేషన్‌కు సాయపడిన సాక్షి, కలెక్టర్‌కు రుణపడి ఉంటా.

– వెంకటరమణ

పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవాలి



హుజూర్‌నగర్ : ఆర్డీఓ వెంకారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న టీయూడబ్ల్యూజే, ప్రజాసంఘాల నాయకులు



కోదాడ : ఆర్డీఓకు వినతిపత్రం అందిస్తున్న టీయూడబ్ల్యూజే నాయకులు

హుజూర్‌నగర్ : పత్రికా స్వేచ్ఛను కాపాడుకోవాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు కోలా నాగేశ్వరరావు అన్నారు. ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఆదేశాల మేరకు గురువారం హుజూర్‌నగర్‌లో సేవ్ జర్నలిజం డే నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో విలేకరులు నల్లబ్యాడ్జీలు ధరించి ప్లకార్డులతో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఆర్డీఓ వెంకారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాగా సేవ్ జర్నలిజం కార్యక్రమానికి కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, టీజేఎస్, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, పీడీఎస్‌యూ నాయకులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు తన్నీరు మల్లికార్జున్, కె.మహేష్, గుండు వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, వై.రమేష్, నాగరపు పాండు, వల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, పి.హుస్సేన్, యోహాన్, మురళి, వెంకటనారాయణ, బి.గురవయ్య, రాము, రామరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట జర్నలిస్టుల ధర్నా

కోదాడ : జర్నలిస్టుల భద్రతకు ప్రభుత్వాలు మీడియా కమిషన్‌ను ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల హక్కులకు భంగం కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఇండియన్ జర్నలిస్టు యూనియన్) నాయకులు కోరారు. దేశ వ్యాప్త నిరసనలో భాగంగా గురువారం కోదాడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గింజల అప్పిరెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని, ఇది ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టన్నారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఆర్డీఓ కిశోర్‌కుమార్‌కు అందించారు. కార్యక్రమంలో బాదె రాము, కోట రాంబాబు, ఆవుల మల్లికార్జున్, ఏబీఎన్ గాంధీ, చలిగంటి మురళి, రాము, అలుగూరి హరినాథ్, మేకపోతుల వెంకటేశ్వర్లు, రామిరెడ్డి, వాసు, రహీం, సంపత్, నాగరాజు, మోహన్, దామోదర్ తదితరులున్నారు.

మన ఊరు - మనబడితో మౌలిక వసతులు



కోదాడరూరల్ : కాపుగల్లులోని పాఠశాలలో పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొల్లం

కోదాడరూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఊరు- మనబడితో పాఠశాలల్లో మౌలిక వసతులు సమకూరుతున్నాయని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని కాపుగల్లు ఉన్నత పాఠశాలలో రూ.1.20 కోట్లతో చేపట్టిన మన ఊరు – మనబడి పనులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ చింత కవితారాధారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణకుమారి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు, సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మోతె : మండల కేంద్రంలో అయ్యప్పస్వామి దేవాలయ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మెట్టు అలివేలు నారాయణరెడ్డి, ఎంపీటీసీ విద్యావతి, మండల అధ్యక్షుడు శీలం సైదులు, తదితరులు పాల్గొన్నారు.

పనులను త్వరితగతిన పూర్తిచేయాలి



మఠంపల్లి : పెదవీడు పాఠశాలలో మన ఊరు- మన బడి పనులు తనిఖీ చేస్తున్న ఎంపీడీఓ

హుజూర్‌నగర్‌రూరల్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మన ఊరు -మన బడి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని తహసీల్దార్ వజ్రాల జయశ్రీ, ఎంపీడీఓ శాంతకుమారి కాంట్రాక్టర్లకు సూచించారు. గురువారం కలెక్టర్ వెంకట్రావు ఆదేశాల మేరకు మండలంలోని బూరుగడ్డ, లింగగిరి, అమరవరం గ్రామాలను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు అనంతరం ఆయా గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో నిల్వ ఉన్న బియ్యాన్ని తనిఖీ చేశారు. తదనంతరం అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు ఇచ్చే న్యూట్రీషన్ కిట్లు, మధ్యాహ్న భోజనాన్ని వారు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీఓ మౌలాన, సర్పంచ్‌లు షేక్ సలిమారంజాన్, కర్నాటి అంజిరెడ్డి, సుజాత, ఆర్ఐ షరీఫ్, కార్యదర్శులు, తదితరులు ఉన్నారు.

మన ఊరు– మన బడి పనుల పరిశీలన

మఠంపల్లి : మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో చేపట్టిన అభివృద్ధి పనులు వేగంగా పూర్తిచేయాలని ఎంపీడీఓ జానకిరాములు, తహసీల్దార్ సాయాగౌడ్‌లు అన్నారు. గురువారం మండలంలోని పెదవీడులోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు- మన బడి పనులను పరిశీలించారు. అదేవిధంగా అల్లీపురం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని తహసీల్దార్ సాయాగౌడ్ తనిఖీ చేసి మాట్లాడారు. రాయచంద్రాపురం తండాలో ఎంపీఓ ఆంజనేయులు రేషన్ దుకాణం, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఆయా కార్యక్రమాలలో కార్యదర్శులు లక్ష్మణ్, నరేందర్‌రెడ్డి, హెచ్ఎం శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ నాగు నాయక్ తదితరులున్నారు.

అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు



కోదాడరూరల్ : అరెస్టయిన కాంగ్రెస్ నాయకులు

కోదాడరూరల్ : అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం హైదరాబద్‌లోని సిట్ కార్యాలయ ముట్టడికి వెళ్తున్నారనే సమాచారం మేరకు రూరల్ పోలీసులు ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో శ్రీనివాసరావు, సురేష్, రఫీ, సులోచనరావు ఉన్నారు.

యూత్ కాంగ్రెస్ నాయకుల ముందస్తు అరెస్ట్

హుజూర్‌నగర్ : ఖమ్మం, వరంగల్, మహబుబాబాద్, కరీంనగర్ జిల్లాలలో సీఎం కేసీఆర్ పర్యటన సందర్భంగా హుజూర్‌నగర్‌లో పోలీసులు గురువారం యూత్ కాంగ్రెస్ నాయకులను ముందుస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. నాయకులు కె.మహేష్, కె.వినయ్, పి.బాలకృష్ణ, ఆర్.రాము, కె.వీరబాబు, రవీందర్ ఉన్నారు.

భగత్‌సింగ్ త్యాగం మరువలేనిది



గరిడేపల్లి : గడ్డిపల్లిలో నివాళులర్పిస్తున్న శివాజీ సేవా సమితి సభ్యులు



కోదాడఅర్బన్ : నివాళులర్పిస్తున్న మల్లు నాగార్జునరెడ్డి, సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : దేశ కోసం ప్రాణాలు అర్పించిన విప్లవ యోధుడు భగత్‌సింగ్ త్యాగం మరువలేనిదని సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు యల్లావుల రాములు అన్నారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీనివాస్, నాయకులు వై.రమేష్, జి.వెంకన్న, జె.రమేష్, నాగార్జున, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో..

హుజూర్‌నగర్‌లో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహించారు. పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి చందర్‌రావు, నాయకులు ధరావత్ రవి, సుందరయ్య, మురళి, నరేష్, రాధాకృష్ణ, మహేష్ పాల్గొన్నారు

భగత్‌సింగ్ ఆశయసాధనకు నడుం బిగించాలి

కోదాడఅర్బన్ : భగత్‌సింగ్ ఆశయ సాధనకు యువకులు నడుం బిగించాలని సీపీఎం సూర్యాపేట జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి అన్నారు. గురువారం భగత్‌సింగ్ 92వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న భగత్‌సింగ్ విగ్రహానికి సీపీఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు బుర్రి శ్రీరాములు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ఎం.ముత్యాలు, వెంకటనారాయణ, న్యాయవాదులు వి.రంగారావు, వి.నర్సయ్య, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జీవితం యువతకు ఆదర్శం

గరిడేపల్లి : మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో గురువారం శివాజీ సేవా సమితి ఆధ్వర్యంలో భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల జీవితం యువతకు ఆదర్శమన్నారు. కార్యక్రమంలో కొలిపాక జగదీష్, సలిగంటి మనోజ్, మాలోతు కృష్ణ, సలిగంటి గణేష్, అనిల్, వాసు, సుబ్బు, సాయి దీపక్ తదితరులు ఉన్నారు.

లౌకికవాద పరిరక్షణకు ఉద్యమించాలి

పాలకవీడు : భగత్‌సింగ్ స్ఫూర్తితో లౌకికవాద పరిరక్షణకు యువత ఉద్యమించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు అన్నారు. గురువారం మండలం కేంద్రంలో భగత్‌సింగ్ 92వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట సుధాకర్‌రావు, సురేష్, మహేష్, ధర్మయ్య, శ్రీనివాస్, వేణు తదితరులు పాల్గొన్నారు.

డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో..

నడిగూడెం : మండల పరిధిలోని కరివిరాలలో గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమర యోధుడు భగత్‌సింగ్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ సంఘం మండల కార్యదర్శి కేసగాని భద్రయ్య, హుస్సేన్, నజీర్, ఉమర్, పాషా, వెంకటేష్ ఆసీఫ్, పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెంలోని సీపీఐ కార్యాలయం సోమిరెడ్డి వెంకటరెడ్డి స్మారక భవనంలో గురువారం భగత్ సింగ్ వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు సృజన, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వి.నారాయణరెడ్డి, సీహెచ్ రవి, సత్యం, సైదులు, రామారావు, నాగేశ్వరావు, శ్రీను, వెంకటరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఎం, కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్న గ్రామంలోని సీపీఎం పార్టీ కార్యాలయంలో సీపీఎం, కేవీపీఎస్‌ల ఆధ్వర్యంలో భగత్ సింగ్ 92వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వర్‌రావు, నాయకులు బాబురావు, మురళి, రాములమ్మ తదితరులున్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యానికి మేలు



చిలుకూరులో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ అధికారులు, సర్పంచ్, ఉపాధ్యాయులు

గరిడేపల్లి : పౌష్టికాహారంతో ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని ఎంపీపీ పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. గురువారం మండలంలోని గరిడేపల్లి, గానుగుబండ, పాత అప్పన్నపేట, కీతవారిగూడెం, రాయినిగూడెం గ్రామాల్లో పోషణ్ పక్వాడ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గరిడేపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ సీతారాంరెడ్డి, సూపర్‌వైజర్ మల్లేశ్వరి, ఉప సర్పంచ్ సైదాబీరాజుమహమ్మద్, అంగన్‌వాడీ టీచర్లు ధనమ్మ, సరిత, శ్రీలక్ష్మి, మంగమ్మ, రామ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆశ వర్కర్లు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

పోషణ్ పక్వాడను జయప్రదం చేయాలని ర్యాలీ

చిలుకూరు : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ గురువారం చిలుకూరు జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో కలిసి ఐసీడీఎస్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ కొడారు బాబు, అంగన్‌వాడీ కేంద్రం సూపర్‌వైజర్ సునీత, కార్యదర్శి శోభన్‌బాబు, ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, టీచర్లు సిరికొండ కవిత, సరస్వతి, జయలక్ష్మి, జ్యోతి, నిర్మల, లక్ష్మి పాల్గొన్నారు.

బేతవోలులో..

పోషణ్ పక్వాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ బేతవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో కలిసి ఐసీడీఎస్ అధికారులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వట్టికూటి చంద్రకళ నాగయ్య, సూపర్‌వైజర్ ఉపేంద్ర, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్ పరిధిలోని మల్లన్ననగర్, మాధవరాయినిగూడెంలోని అంగన్‌వాడీ కేంద్రాలలో గురువారం పోషణ అభియాన్‌లో భాగంగా ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహారంపై అవగాహన కల్పించారు. వార్డు కౌన్సిలర్ జె.శంభయ్య, అంగన్‌వాడీ టీచర్లు శాంతరాజ్యం, కె.శైలజ, ఆయాలు, స్థానికులు పాల్గొన్నారు.

పోషక ఆహారాన్ని అందించాలి

హుజూర్‌నగర్‌రూరల్ : గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషణ విలువలతో కూడిన ఆహారాన్ని అందించాలని జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని వేపలసింగారం, సీతరాంపురం, లింగగిరి గ్రామాల సర్పంచ్‌లు అన్నెం శిరీషాకొండారెడ్డి, అద్దంకి సైదేశ్వరరావు, కర్నాటి అంజిరెడ్డితో కలిసి గర్భిణులకు న్యూట్రీషన్ కిట్లు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కుందూరు విజయభాస్కర్ రెడ్డి, కార్యదర్శి పెండెం నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు జరీనా, రమాదేవి, ఆశ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం

నేరేడుచర్ల : చిరుధాన్యాలతో సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు అన్నారు. గురువారం మండలంలోని దిర్శించర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన పోషణ్ పక్వాడ పక్షోత్సవంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు పోషణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాధవి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాధవి, కార్యదర్శులు రమాదేవి, నర్సింహరావు, ఎఎన్ఎం జానమ్మ, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీనివాస్‌రావు, శ్రీనివాస్, అశోక్‌కుమార్, యాదగిరి, సఫీయా, వెంకట కృష్ణ, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి

మునగాల : కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కంటి వెలుగు క్యాంప్ ఆర్గనైజర్ లింగం రామకృష్ణ కోరారు. గురువారం మునగాల మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నారాయణగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని గ్రామ సర్పంచ్ గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ప్రతిఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ అధికారి కత్తి రవళి, ఉపసర్పంచ్ కాంపాటి వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ సూపర్‌వైజర్లు శ్రీనివాస్, వినోద, గ్రామ పంచాయతీ కార్యదర్శి రజిత, వార్డు సభ్యులు మంగయ్య, సీతయ్య, గోపాల్‌రెడ్డి, శంభమ్మ, ఉపేంద్ర, ఏఎన్ఎం ఎం.మమత, రమేష్, డీఈఓ శైలజ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా గులాబీ జెండా ఎగరాలి

మఠంపల్లి : రానున్న ఎన్నికల్లో మండలంలోని అన్ని గ్రామాల్లో గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జ్ మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వరదాపురంలో బీఆర్ఎస్ క్లస్టర్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జెడ్పీటీసీ జగన్ నాయక్, కోలాహలం కృష్ణంరాజు, నవీన్‌నాయక్, భరత్‌నాయక్, కోటానాయక్, భక్షానాయక్, సైదయ్య, మట్టయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలి

నేరేడుచర్ల : కేంద్ర ప్రభుత్వం రైతుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఫసల్ బీమా పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని బీజేపీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు తాళ్ల నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతులు ఫసల్ బీమా యోజన పథకం ద్వారా పంట నష్టం పొందవచ్చన్నారు. సమావేశంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు పార్తన బోయిన విజయ్‌కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు బాల వెంకటేశ్వర్లు, నాయకులు రామ్మూర్తి, నాగిరెడ్డి, రాజేష్‌రెడ్డి తదితరులున్నారు.

తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వామికం

మునగాల : రాష్ట్ర ప్రభుత్వ అవినీతిపై ఉద్యమిస్తున్న బహుజన నాయకుడు తీన్మార్ మల్లన్న అరెస్ట్ అప్రజాస్వామికమని, ఆయన అరెస్ట్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ అన్నారు. గురువారం మండలంలోని ఆకుపాములలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పాలంపల్లి సుధాకర్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. మల్లన్నను విడుదల చేయకుంటే రాష్ట్రంలో ర్యాలీలు, రాస్తారోకోలు, ఆందోళనలకు వెనకాడబోమని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు దొంతగాని నాగేశ్వరరావు, సురగాని పరుషరాం, చిక్కుల నరేష్, తాళ్లపాక ఉదయ్ పాల్గొన్నారు.